RNI No - APTEL/2022/81596

జనోదయ

కరీంనగర్ ఆదివారం 24.05.2026 సంపుటి : 03 సంచిక : 165 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Sunday 24.05.2026 Volume: 03 Issue 165 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

మమ్మల్ని చూసి భయం

కాక్రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్ మూసివేతపై అభిజిత్ దీప్కే ఉద్యమం ఆగదని, బొద్దింకలకు మరణం లేదని వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 22: దేశ యువతలో పెను సంచలనం సృష్టించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వెబ్‌సైట్ మూతపడింది. అంతేకాదు, సీజేపీ పేరుతో ప్రారంభించిన సోషల్ మీడియా హ్యాండిళ్లన్నింటినీ హ్యాక్ చేశారని, అవి తమ నియంత్రణలో లేవని పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే శనివారం ఎక్స్‌లోని తన వ్యక్తిగత హ్యాండిల్ లో ప్రకటించారు. తన వ్యక్తిగత ఇన్‌స్టాగ్రాం ఎకౌంట్ కూడా హ్యాక్ అయ్యిందన్నారు. 'నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆన్‌లైన్ పిటిషన్ల ఉద్యమం ప్రారంభించిన మరుసటి రోజే వెబ్‌సైట్‌ను నిలిపివేయటమే గాక మా ఎకౌంట్లను హ్యాక్ చేశారు. పేపర్ లీకేజీ కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి బాధ్యుడిని చేస్తూ ధర్మేంద్ర ప్రధాన్ మీద కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సింది. కానీ, జవాబుదారీతనాన్ని కోరుతున్న మా పార్టీ మీద చర్యలు తీసుకున్నారు. నవ భారత్ అంటే ఇదే' అని అభిజిత్ పేర్కొన్నారు. పార్టీ సభ్యులుగా ఆన్‌లైన్‌లో 10 లక్షల మంది చేరారని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ ఆరు లక్షల మంది పిటిషన్ సమర్పించారని, ఇంత మంది అభిప్రాయాల్ని పక్కనపెడుతూ వెబ్‌సైట్‌ను రద్దు చేయటం కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణికి నిదర్శమన్నారు. 'బొద్దింకలంటే ప్రభుత్వానికి ఎందుకంత భయం? ప్రభుత్వ నిరంకుశత్వం భారతదేశ యువత కళ్లు తెరిపిస్తోంది. మాకు మెరుగైన భవిష్యత్తు కావాలని డిమాండ్ చేయటమే మేం చేసిన నేరమా? మీరు అకౌంట్లను హ్యాక్ చేసి నిలిపివేయగలరు కానీ, ఉద్యమాన్ని హ్యాక్ చేయలేరు. మేం ఆగిపోయే ప్రశ్నే లేదు. ఈ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఎలుగెత్తి చాటుతూనే ఉంటాం. ప్రతీ దాడి మమ్మల్ని మరింత బలోపేతం చేస్తుంది. ఉద్యమాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే ప్రణాళికలపై పని చేస్తున్నాం. దాని గురించి వీలైనంత త్వరలోనే వివరాలు వెల్లడిస్తాం. బొద్దింకలకు మరణం లేదు' అని తెలిపారు. అంతకు ముందు అభిజిత్ ఇన్‌స్టాగ్రాంలో ఓ వీడియో విడుదల చేశారు. 'సీజేపీ ఎటువంటి నిరసనలకు పిలుపు ఇవ్వలేదు. ఏదైనా

అవాంఛనీయ ఘటన జరిగితే మొత్తం ఉద్యమం మీదే దుష్ప్రచారం చేయాలని, అటువంటి అవకాశం కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. కాబట్టి, కాక్రోచ్‌లందరూ శాంతియుతంగా, జాగ్రత్తగా ఉండాలి' అని సూచించారు. కాగా, సీజేపీ ఎక్స్ హ్యాండిల్‌ను ఇంతకుముందే నిలిపివేసిన నేపథ్యంలో 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే హ్యాండిల్‌ను ఆ పార్టీ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇది ప్రస్తుతం కొనసాగుతోంది. దీని ఫాలోయర్ల సంఖ్య 20 లక్షలు దాటింది. సీజేపీ ఇన్‌స్టాగ్రాంలో ప్రస్తుతానికి 2 కోట్ల 22 లక్షల మంది ఫాలోయర్లున్నారు. ఇవి రెండూ కూడా హ్యాకయ్యాయని అభిజిత్ వెల్లడించారు.

ప్లే ఆఫ్స్ రేసులో పంజాబ్

ఎట్టకేలకు లీగ్ దశ ఆఖరి మ్యాచ్‌లో విజయంతో పంజాబ్ కింగ్స్ ఊపిరి పీల్చుకుంది. వరసగా ఆరు ఓటములతో ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్షిష్టంగా మారిన వేళ లక్నో సూపర్ జెయింట్స్‌పై భారీ విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 197 పరుగుల ఛేదనలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(69) అర్ధ శతకంతో మెరవగా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(101 నాటౌట్) తొలి శతకంతో కదం తొక్కాడు. ప్రత్యర్థి బౌలర్లను ఎడాపెడా ఉతికేసిన ఈ ద్వయం శతక భాగస్వామ్యంతో విజయానికి బాటలేసింది. మొత్తంగా ఏడో విజయం.. 5 పాయింట్లతో నాలుగో స్థానంలోకి దూసుకెళ్లింది పంజాబ్.పంతొమ్మిదో సీజన్‌లో పంజాబ్ కింగ్స్ అదిరే విజయంతో లక్నోకు భారీ స్కోర్ కొట్టనిచ్చిన పంజాబ్ కింగ్స్‌కు ఆదిలోనే షమీ షాకిచ్చాడు. తొలి బంతికే అర్జున్ టెండూల్కర్ క్యాచ్ పట్టడంతో ప్రియాన్ష్ ఆర్య(0) ఔటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో కూపర్ కొన్నొల్లి(18)ని బౌల్డ్ చేసిన రెండో వికెట్ అందించాడు షమీ. వెంటవెంటనే కీలక వికెట్లు పడడంత ప్రభ్‌సిమ్రన్ సింగ్(69), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(101 నాటౌట్ : 51 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లు)లు ఆచితూచి ఆడారు. రథ్వీ ఓవర్లో ఫోర్, సిక్సర్‌తో రన్స్ రాబట్టగా పంజాబ్ పవర్ ప్లేలో 65 పరుగులు చేసింది.పవర్ ప్లేలో నింపాదిగా ఆడిన అయ్యర్, ప్రభ్‌సిమ్రన్ జోడీ లక్నో బౌలర్లకు

చుక్కలు చూపించింది. విధ్వంసక ఆటతో అర్ధ శతకం బాదిన ప్రభ్‌సిమ్రన్ 62 పరుగుల లైఫ్ లభించింది. ప్రిన్స్ యాదవ్ ఓవర్లో అతడు ఆడిన బంతిని బదొని క్యాచ్ అందుకున్నాడు. కానీ, బదొని చేతిలో ఉండగానే బంతి నేలకు తాకడంతో టీవీ అంపైర్ నాటౌటిచ్చాడు. అయితే.. అర్జున్ టెండూల్కర్(1-36) సూపర్ యార్కర్‌తో అతడిని వెనక్కి పంపి మూడో 140 పరుగుల భాగస్వామ్యాన్ని విడదీశాడు. ఆ తర్వాత సూర్యాన్ష్ శెడ్గే(9 నాటౌట్) తోడుగా అయ్యర్ జట్టును గెలిపించాడు. విజయానికి 3 పరగులు అవసరమవ్వగా సిక్సర్ బాదిన అయ్యర్ సెంచరీ పూర్తి చేసుకోగా ఏడు వికెట్ల తేడాతో నెగ్గిన పంజాబ్ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఆమోదం

గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు..!

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి క్యాబినెట్ అంగీకరించింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. అలానే గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు, రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని క్యాబినెట్ తీర్మానించింది. సచివాలయంలో శనివారం భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రులు అభివృద్ధికి సంభందించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

మండుతున్న ఎండలు

48 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు

భిన్న వాతావరణ సంక్షోభంలో భారత్

న్యూఢిల్లీ, మే 23: దేశంలో మండుటెండలు 48 డిగ్రీలకు చేరుకొన్నాయి. ఈ నెల 28 వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందనిడప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) శనివారం హై అలర్ట్ జారీ చేసింది. మరోవైపు ఒకేసారి రెండు విభిన్నమైన వాతావరణ పరిస్థితులను దేశం చూస్తున్నది. ఉత్తర భారతంలోని మైదాన ప్రాంతాలను తీవ్రమైన వడగాలులు దహించి వేస్తుండగా అనేక ఇతర ప్రాంతాలలో రుతు పవనాలకు ముందు జరిగే కార్యకలాపాలు తీవ్రమవుతున్నాయి.రానున్న 12 గంటల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని 14 రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, పలు ఈశాన్య రాష్ట్రాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. తీవ్రమైన ఎండల కారణంగా ప్రజల దైనందిన జీవితం తీవ్రంగా ప్రభావితమైంది. డీహైడ్రేషన్, వడదెబ్బ, సంబంధిత అనారోగ్యాలతో బాధ పడుతున్న రోగుల సంఖ్య దవాఖానల్లో పెరిగినట్లు సమాచారం.

ప్రముఖ సంఘసేవకులు బోయిని లక్ష్మయ్య యాదవ్ 9వ వర్ధంతి

సందర్భంగా రక్తదాన, ఉచిత వైద్య శిబిరం విజయవంతం బిఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు

జనోదయ : శేరిలింగంపల్లి

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్‌పేట్‌లో ఉన్న బిఎల్ వై హోమ్స్ వద్ద ప్రముఖ సంఘసేవకులు కీర్తిశేషులు బోయిని లక్ష్మయ్య యాదవ్ 9వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు, వైద్య సలహాలు అందించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితులలో గుండెపోటు లేదా ప్రమాదాలకు గురైన వ్యక్తుల ప్రాణాలను రక్షించేందుకు సీపీఆర్ ఎలా చేయాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఆర్ ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చో వైద్య నిపుణులు ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. బిఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు ప్రముఖ వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. బోయిని లక్ష్మయ్య యాదవ్ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బోయిని శ్రీకాంత్ యాదవ్, మల్లేష్ యాదవ్, రాజేష్ యాదవ్, నాగుల్ పటేల్, దివాన్ యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, శ్రీశైలం కురుమ, శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్, నాగులు పార్నంది, పాలెం శీను, సత్యనారాయణ రాజు, సురేష్ యాదవ్, రాజు ముదిరాజ్, శివ కురుమ, మహేష్ గౌడ్, ఆంజనేయులు చౌదరి, రామారావు, సుబ్బారావు తదితరులు, అనేక మంది వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పీడీఎస్ 'బియ్యం పట్టివేత'

చెన్నారావుపేట మండలం గురిజాలలో టాస్క్‌ఫోర్స్ దాడి నిందితుడు అరెస్ట్

జనోదయ: వరంగల్ ప్రతినిధి

చెన్నారావుపేట మండలం గురిజాల గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ రూ.87,500 ఉంటుందని అధికారులు తెలిపారు.వాహనం సహా సీజ్ విశ్వసనీయ సమాచారం మేరకు గురిజాల గ్రామంలో పోతు నర్సింహారెడ్డి ఇంటి ముందు ఆ్రా 24 ఎదీ 9672 నంబర్ గల అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో తరలిస్తున్న 60 తెల్ల బస్తాల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ బృందం స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో గురిజాల గ్రామానికి చెందిన గోలి రవీందర్ (46) ను అదుపులోకి తీసుకున్నారు. సీజ్ చేసిన బియ్యం, వాహనం, నిందితుడిని తదుపరి చర్యల నిమిత్తం చెన్నారావుపేట పోలీసులకు అప్పగించారు. ఈ దాడి లో ఏసీపీ ఎ. మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ జి. బాబూలాల్, ఎస్సై కె. సుధాకర్, టాస్క్‌ఫోర్స్ బృందం ఈ దాడుల్లో పాల్గొన్నారు.

దుబ్బ వీరలక్ష్మికి నివాళులర్పించిన కేతిరి రాజశేఖర్

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాతృమూర్తి మృతి

జనోదయ : వరంగల్ ప్రతినిధి

కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాతృమూర్తి దుబ్బ వీరలక్ష్మి శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్ వీరలక్ష్మి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దుబ్బ శ్రీనివాస్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై దుష్ప్రచారం చేస్తే ఊరుకోం

ప్రైవేట్ ఛానల్ అసత్య ప్రచారాలపై అడుప మహేష్ తీవ్ర ఆగ్రహం

జనోదయ : వరంగల్ ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సాధిస్తున్న తిరుగులేని ఎదుగు దలను చూసి ఓర్వలేకే ప్రైవేట్ పింకీ ఛానల్ కావాలని పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌పై అసత్య ప్రచారాలు చేయిస్తోందని కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ అడుప మహేష్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా అడుప మహేష్ మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ స్థాయి నుండి సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, కష్టంతో అంచలంచెలుగా ఎదిగి పీసీసీ అధ్యక్షుడైన సమర్థవంతమైన బీసీ ఉద్యమ నేత అని కొనియాడారు. పదవి చేపట్టినప్పటి నుండి చాకచక్యంగా వ్యవహరిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వంటి అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ.. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సాధిస్తున్న విజయాల వెనుక ఆయన వ్యూహాలు, శ్రమ ఉందని, పార్టీకి బలమైన వెన్నుదన్నుగా నిలిచారని స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంపై కార్యకర్తలందరూ సంతోషంగా ఉన్నారని, ప్రజాదరణ ఉన్న నేతపై కావాలనే కుట్రపూరితంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మీడియా సంస్థలు ఇకనైనా చిల్లర పద్ధతులు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. పార్టీ శ్రేణులన్నీ ఆయనకు కొండంత అండగా ఉంటాయని స్పష్టం చేశారు.

రైతులను నిలువునా ముంచుతున్న వడ్ల కొనుగోలు సెంటర్లు

అక్రమాలకు పాల్పడుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

జనోదయ : చెన్నూర్ ఆర్సి

బీసీ జేఏసీ చైర్మన్ సిద్ధి రమేష్ యాదవ్,చెన్నూరు మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులను తీవ్రంగా దోపిడీ చేయడం. బాధ కలిగిస్తోంది. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని. ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు. తీసుకువస్తుంటే, అక్కడి నిర్వాహకులు అనేక అక్రమాలకు పాల్పడుతూ రైతులను నిలువునా ముంచుతున్నారని బీసీ జేఏసీ చైర్మన్ సిద్ధి రమేష్ యాదవ్, తీవ్రంగా ఆరోపించారు.వడ్ల కొనుగోలు సమయంలో రైతులకు ట్రక్ సీడ్ ఇవ్వకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడం అత్యంత అన్యాయమని ఆయన పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని తరలించడానికి భారీ ఖర్చులు భరిస్తున్నప్పటికీ, ట్రక్ సీడ్ ఇవ్వకుండా కొనుగోలు చేయడం. హమాలి ఖర్చులు రైతులే భరించడం వల్ల రైతులకు అదనపు భారం అవుతుంది. అంతేకాకుండా ప్రతి 40 కిలోల బస్తాకు ఐదు కిలోల వరకు అక్రమంగా కటింగ్ చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విధంగా తరుగుదల పేరుతో రైతుల శ్రమను దోచుకోవడం దారుణమని ఆయన అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ఉన్నతాధికారులు మాత్రం ఈ అక్రమాలను చూసీ చూడనట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం ప్రకటిస్తున్న సంక్షేమ విధానాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని, మధ్యవర్తులు కొంతమంది నిర్వాహకుల వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు.అక్రమాలకు పాల్పడుతున్న వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుండి అక్రమంగా ఐదు కిలోల తరుగుదల చేస్తున్న సిబ్బందిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని కోరారు. అదేవిధంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో పారదర్శకంగా తూకాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు సరైన రసీదులు ఇవ్వాలని సూచించారు.రైతు దేశానికి వెన్నెముక అని ప్రతి ప్రభుత్వం చెబుతుంటే, క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితి మాత్రం రోజురోజుకూ దయనీయంగా మారుతోందన్నారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వకపోతే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇకనైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని,లేకపోతే రైతు సంఘాలు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలుచేపడతామని సిద్ధిరమేష్‌యాదవ్ హెచ్చరించారు.

తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకట్ నారాయణకు 'ఘన సన్మానం'

ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కారం

జనోదయ : వరంగల్ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ నిర్మాత, ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి వెంకట్ నారాయణ నూతనంగా తెలుగు అకాడమీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో ఉద్యమకారులు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.అనంతరం వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ.. ఉద్యమ తొలి కాలం నుండి ప్రొఫెసర్ జయశంకర్, బియ్యాల జనార్ధన్, గద్దర్, కాళోజీ నారాయణరావు, భూపతి కృష్ణమూర్తితో కలిసి తెలంగాణ ఆకాంక్షల కోసం నిరంతరం శ్రమించిన వెంకట్ నారాయణకు ఈ పదవి దక్కడం ఉద్యమకారులందరికీ గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వంలో

అధికారిక పదవిలో కొనసాగుతున్న వెంకట్ నారాయణ దౌత్యకారునిగా వ్యవహరిస్తూ.. తొలి నుండి రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా చూడాలని, ఉద్యమకారుల డిమాండ్ల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదిక ముఖ్య నేతలు డాక్టర్ కేడల ప్రసాద్, ఐతం నగేష్, రుద్రోజు నవీన్, నవరత్న ఆనంద్ గౌడ్, సయ్యద్ గౌస్, ఎండి అస్లాం, ఎండి ఆజి, అంకుష్ వా ఆలి, రామ్ కుమార్, జి. రవీందర్, టి. మార్కండేయ, స్వర్ణలత, దేవి, పద్మ, జన్ను భాగ్య, బొల్లు లక్ష్మి,జి స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెకుంటలో ఉచిత చెస్ట్ ఎక్స్ రే శిబిరం విజయవంతం

బీపీ, షుగర్ పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ సద్వినియోగం చేసుకున్న గ్రామస్తులు

జనోదయ : వరంగల్ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామపంచాయతీ వద్ద గల గ్రామీణ ఆరోగ్య సబ్ సెంటర్‌లో శనివారం ఉచిత చెస్ట్ ఎక్స్ రే, బీపీ, షుగర్ పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. వరంగల్ జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు ఆధ్వర్యంలో, గీసుకొండ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శౌర్య శరణ్య పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గొర్రెకుంట గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఉచితంగా ప్రభుత్వం అందించే పరీక్షలు, మందులతో ఆరోగ్యాలను కాపాడుకోవాలని

కోరారు. శిబిరం నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ నేహా, మార సాగర్, ఇంద మనోజ్, ఏఎన్ఎంలు శకుంతల, భవాని, మాధవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సూపర్‌వైజర్ కిరణ్ కుమార్, ఎక్స్ రే ఆపరేటర్ రంజిత్, ఆశా వర్కర్లు వజ్ర, నిర్మల, అపరంజి, రమ్యకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

అర్జీ-1 సిఎస్పిలో మల్టి డిపార్ట్మెంట్ సమావేశం

జనోదయ : గోదావరిఖని

సింగరేణి అర్జీ-1 జి.డి.కే సి.యస్.పి, ఏరియా వర్క్ షాప్ మరియు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేములు లక్ష్యాల సాధనే ధ్యేయం, ప్రణాళికలపై సుదీర్ఘ చర్చ సింగరేణి సంస్థ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను విజయవంతంగా సాధించడమే ధ్యేయంగా.. సంస్థ చైర్మణ్, ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం జి.డి.కే సి.యస్.పి, ఏరియా వర్క్ షాఫ్ మరియు సాయంత్రం ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు మిగతా అన్ని విభాగాలతో మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది.ఈ సమావేశంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) కి గాను సంస్థ సాధించాల్సిన మైలురాళ్లు, ఎదురవుతున్న సవాళ్లపై అధికారులు, మల్టీ డిపార్ట్ మెంట్ కమిటీ సభ్యులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గనుల పనితీరును మరియు భవిష్యత్తు కార్యాచరణను వివరించారు.ఉత్పత్తి ఉ ఉత్పాదకత: ఆర్.జి-1 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి పెంపునకు అనుసరించాల్సిన వ్యూహాత్మక ప్రణాళికలు.రవాణా నిర్వహణ, బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా నెలల వారీగా రవాణా లక్ష్యాలను సజావుగా పూర్తి చేయడంపై వివరించారు.పోటీ మార్కెట్‌లో సంస్థను లాభాల బాటలో నడిపించేందుకు ఖర్చు నియంత్రణ, నాణ్యతపై దృష్టి, మార్కెట్ సవాళ్లు: ప్రస్తుత మార్కెట్ పోటీని తట్టుకుంటూ సంస్థను లాభాల బాటలో పయనింపజేయడంపై తెలిపారు.ఉద్యోగుల, కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా

ముందుకు తీసుకెళ్లడం.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆర్జీ-1 పరిధిలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి ప్రతి ఒక్క విభాగం సమన్వయంతో పనిచేయాలని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో ఏ.ఐ.టి.యు.సి గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఐ.ఇ.డి ఏజీఎం ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రాంమోహన్, సివిల్ డీజీఎం ఫైడీశ్వర్, ధనలక్ష్మి భాయి ఏరియ వర్క్ షాఫ్ డిజియం జితేందర్ సింగ్, చంద్రశేఖర్, నారయణమూర్తి, రాజ్ కుమార్, హరీష్ మేనేజర్ స్టాటుటరి మేనేజర్ సుదీర్ జక్కుల్ వార్, సీనియర్ పివో శ్రవణ్ కుమార్, అధికారులు రాజన్న, బ్రహ్మాజీ రావు, అశోక్ రావు, సురేష్, జస్వంత్ ఇఇ, ఫిట్ సెక్రటరిలు బండి మల్లేష్ రవిలతో అధిక సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జైపూర్,ఇందారం ప్రాంతాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు

జనోదయ : ఆర్ సి చెన్నూర్

జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ బస్ స్టాండ్,ఇందారం చౌరస్తా ప్రాంతం,ఆటో స్టాండ్ ప్రాంతం,పాన్ షాపులు, హోటళ్లు,టీ స్టాళ్లతో పాటు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ భీమేష్, మంచిర్యాల నార్కోటిక్ టీమ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జైపూర్ సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి రహిత రామగుండం కమిషనరేట్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను వినియోగించినా, విక్రయించినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలు,ప్రవర్తన, స్నేహితుల వివరాలు, అలవాట్లపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు.ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా పలు పాన్ షాపులు, హోటళ్లలో నార్కోటిక్ డాగ్ సహాయంతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్‌తో పాటు జైపూర్ పోలీసులు పాల్గొన్నారు.

రంగనాథ స్వామి ఆలయంలో ఘనంగా అభిషేకాలు

నూతన చైర్మన్, ధర్మకర్తలకు శాలువాలతో సత్కారం

జనోదయ : వరంగల్ ప్రతినిధి

స్థానిక చారిత్రకమైన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో సప్తమి శనివారం ఉదయం దక్షిణ ముఖ ఆంజనేయస్వామి వారికి పంచామృతాలతో ఘనంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ గోషికొండ శకుంతల సుధాకర్, ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, మెడికుర్తి లోకేష్, పిట్టల కోటేశ్వర్ ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యుల మంత్రోత్సవాలతో పూజలు నిర్వహించారు. స్వామి వారి పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కిరెడ్డి పూర్ణిందర్ రెడ్డి, సీతారామాంజనేయ దేవాలయం చైర్మన్ దాసరి రాజేష్ నూతన చైర్మన్, ధర్మకర్తలను శాలువాలతో సత్కరించారు.

సైబరాబాద్ షీ టీమ్స్ డికాయ్ ఆపరేషన్లు..24 మంది పట్టివేత

జనోదయ : శేరిలింగంపల్లి

సైబరాబాద్ షీ టీమ్స్ గత వారం మొత్తం 102 డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి, ప్రజా ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న 24 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిపై 30 చిన్న కేసులు నమోదు చేసి, మరికొందరికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మహిళల నుండి వివిధ మార్గాలలో వచ్చిన 20 ఫిర్యాదులను స్వీకరించి చర్యలు చేపట్టారు. సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఒక వ్యభిచార నిరోధక చట్టం కేసులో ఒక బాధితురాలిని రక్షించి, ఒక నిందితుడిని అరెస్ట్ చేసింది. మరో జువెనైల్ జస్టిస్ చట్టం కేసులో ఇద్దరు బాలురను రక్షించి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, మహిళా సాధికారత కేంద్రాల ద్వారా 35 కుటుంబాలను తిరిగి కలిపే ప్రయత్నాలు విజయవంతంగా నిర్వహించారు. అలాగే అవగాహన కార్యక్రమాల భాగంగా మహిళల భద్రత, సైబర్ మోసాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సోషల్ మీడియా వేధింపులు తదితర అంశాలపై 2378 మందికి అవగాహన కల్పించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో "మెరుగైన ఆరోగ్యకరమైన రేపటి కోసం సంభాషణ" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం మే 19న హెచ్ఎస్‌బీసీ క్యాంపస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మందికి

పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు భద్రత విభాగం డీసీపీ కె.సృజన కమ్యూనిటీ పోలీసింగ్, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ అవగాహనపై మాట్లాడారు. హెచ్ఎస్‌బీసీ ప్రతినిధి మమత మదిరెడ్డి ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, కార్యాలయ సంక్షేమంపై వివరించారు. ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవీద్ కార్పొరేట్లు, పోలీసుల మధ్య భాగస్వామ్యం అవసరాన్ని వివరించగా, భౌతిక భద్రత నిపుణుడు దేవేంద్ర తారే అత్యవసర పరిస్థితులలో భద్రత చర్యలపై సూచనలు చేశారు. ఎస్‌సీఎస్‌సీ డైరెక్టర్ రష్మి సంస్థ చేపడుతున్న భద్రతా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు వ్యక్తిగత భద్రత, మానసిక ఆరోగ్యం, కార్యాలయ రక్షణ, సమాజ బాధ్యత వంటి అంశాలపై చురుకుగా చర్చించారు.

ప్రజలకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బొల్లికుంటలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జనోదయ : మామునూరు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బోల్లికుంట గ్రామంలో రూ.60 లక్షల నిధులతో చేపడుతున్న కూడలి అభివృద్ధి పనులు, సిమెంట్ రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహాత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, జిడబ్లుఎంసి మాజీ మేయర్ గుండు సుధారాణి లతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా రహదారులు, డ్రైనేజీలు, వీధి సౌకర్యాల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. అనంతరం ప్రభుత్వ పథకం ద్వారా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో అక్రమ నిర్మాణంపై చర్యలు

సెల్లార్‌ను బ్యాక్ ఫిల్ చేసిన యజమాని ప్రజావాణి ఫిర్యాదుపై స్పందించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

జనోదయ : శేరిలింగంపల్లి

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) మియాపూర్ సర్కిల్-48 పరిధిలోని మక్తా మహబూబ్‌పేట్ గ్రామంలో అక్రమ నిర్మాణంపై అధికారులు చర్యలు చేపట్టారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు స్థలాన్ని పరిశీలించిన అధికారులు భవన నిర్మాణంలో అనుమతులకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం చేసినట్లు గుర్తించారు. మియాపూర్‌కు చెందిన తౌటి సంతోష్ రెడ్డి 2026 మే18న సిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ప్లాట్ నెంబర్ 281లో యజమాని అనుమతులు లేకుండా సెట్‌బ్యాక్‌లు పాటించకుండా భవన నిర్మాణం చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్, మియాపూర్ సర్కిల్-48 కార్యాలయం స్థలాన్ని తనిఖీ చేయగా, అనుమతించిన స్టిల్ట్ ప్లస్ నాలుగు అంతస్తుల నిర్మాణానికి భిన్నంగా సెల్లార్ ప్లస్ స్టిల్ట్ ప్లస్ నాలుగు అంతస్తుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. దీంతో టీజీ-బీపాస్, జీహెచ్ఎంసీ

CYBERABAD MUNICIPAL CORPORATION
Office of the Deputy Commissioner, Miyapur Circle No.48, CMC

L.r.No.11/TPS/C-48/SLPZ/CMC/2026 Date.22-05-2026

To
Sri. Thouti Santosh Reddy ,
Miyapur.

Sub:- CMC – TPS – Circle No.48 – Prajavani Complaint received in CMC Head Office regarding illegal construction of building without setbacks situated at Maqtha Mahaboobpet (V), Serilingampally (M), R.R. Dist - Information provided - Regarding.

Ref:- 1.Your Prajavani Complaint dt: 18-05-2026 received before the Commissioner, CMC.
2. Building Permit No.1431/GHMC/BPBP/SLP1/2025 dt:16-10-2025

With reference to the above subject cited, it is to inform that you have made a complaint in CMC Head Office Prajavani regarding illegal construction of building without setbacks situated at Maqtha Mahaboobpet (V), Serilingampally (M), R.R. Dist.

This office have inspected the site and observed that the Owner of Plot No 281 has constructed Cellar + Stilt + 4 upper floors in deviation to the sanctioned Stilt + 4 upper floors, accordingly this office has issued a showcause notice under TG-bPASS/ GHMC Act on dated 03-02-2026. Further, this office has issued a speaking order on dated 18-05-2026 , upon receipt of the notices , the owner has back filled the unauthorised cellar.

This is for your kind information.

Deputy Commissioner
Circle-48, SLPZ-CMC

చట్టం ప్రకారం 2026 ఫిబ్రవరి 3న షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం 2026 మే 18న స్పీకింగ్ ఆర్డర్ జారీ చేయగా, భవన యజమాని అక్రమంగా నిర్మించిన సెల్లార్‌ను బ్యాక్ ఫిల్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని ఫిర్యాదుదారునికి అధికారికంగా తెలియజేస్తూ డిప్యూటీ కమిషనర్, సర్కిల్-48 కార్యాలయం లేఖ జారీ చేసింది.

యూపీఎస్సీ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు వరంగల్ సిపి సంప్రీత్ సింగ్

జనోదయ : వరంగల్ క్రైమ్

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తునట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల నుండి ఐదు వందల మీటర్ల పరిధిలో ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టాన్ని అనుసరించి గుమి కూడడం, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపర చర్యలు తప్పవని సిపి హెచ్చరించారు.

చెరువు సుందరీకరణ పనులను వేగంగా పూర్తి చేయాలి

అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్లు

జనోదయ : హనుమకొండ

ఉర్సు చెరువు బండ్ సుందరీకరణ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్పాయ్, డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్లు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెరువు బండ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో బల్దియా ఇంజినీర్ సంతోష్ బాబు, సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.